క్లుప్తంగా

హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తులపై కేసు

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని బీబీగూడెం గ్రామంలో భార్య, భర్తలపై హత్యాయత్నానికి పాల్పడిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వి.మహేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా అక్కలదేవి గ్రామానికి చెందిన దండుగల లక్ష్మయ్య, అతడి ఇద్దరు భార్యలు వెంకటమ్మ, పద్మలపై దాడి చేసి చంపేందుకు ప్రయత్నించిన కుడకుడ గ్రామానికి చెందిన దండుగల శేఖర్, సూర్యాపేటకు చెందిన పల్లపు గోపి, పల్లపు రాఘవ, టేకుమట్ల గ్రామానికి చెందిన పసుపుల చంటిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బెంచీల బహూకరణ

అర్వపల్లి: మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన బచ్చు శ్రీనివాస్ తన తండ్రి బచ్చు నర్సయ్య జ్ఞాపకార్థం గ్రామ శివాలయం, ప్రభుత్వ పాఠశాల వద్ద శుక్రవారం సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తిరుమలగిరి(తుంగతుర్తి): సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 9 మండలాలకు చెందిన 105 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

మద్దిరాల : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఏర్పడి 20నెలలు గడుస్తున్న ఉపాధ్యాయుల,విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యం చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈసమావేశంలో డీటీఎఫ్ మండల అధ్యక్షుడు జిబిలికపల్లి రాములు, ప్రధాన కార్యదర్శి బుస్సా వెంకటేశ్వర్లు, కొరివి మధు, శివకుమార్, విజయ్, ఉమేష్‌రెడ్డి, నాగేష్, సురేష్, షరీఫ్, బొప్పని శ్రీను, బి.రవిందర్, పాల్గొన్నారు.

శ్యాంసుందర్‌రెడ్డికి నివాళి


శ్యాంసుందర్‌రెడ్డి (ఫైల్)

నూతనకల్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన దేశ్‌ముఖ్ జెన్నారెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి(95) గుండెపోటుతో హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో గురువారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన నాగారం సమితి ఏర్పడిన తరువాత మొదటిసారిగా సమితి ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. 1978-83లో తుంగతుర్తి అసెంబ్లీ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిచెందారు. రాజకీయంగా, విద్యాపరంగా ఎంతో మందికి సేవలందించారు. అతడి మృతిపట్ల మండల ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు. అంత్యక్రియలు శనివారం ఎర్రపహాడ్‌లోని వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

ఎలక్ట్రికల్స్ అండ్ శానిటరీ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

తుంగతుర్తి : మండల కేంద్రంలో ఎలక్ట్రికల్స్ అండ్ శానిటరీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రచ్చ చంద్రమౌళి, ఉపాధ్యక్షుడిగా నరాల సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి స్వర్గం మల్లయ్య, కోశాధికారి వరుణ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రచ్చ చంద్రమౌళి మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన కార్యవర్గ సభ్యుడు గుండగాని రామకష్ణ, నారాయణదాసు నరసయ్య, గొడుగు యాదగిరి, స్వర్గం కరుణాకర్, గోపగాని వెంకన్న, అంజయ్య లకు కతజ్ఞతలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర కీలకం

సూర్యాపేటటౌన్ : పర్యావరణ పరిరక్షణలో యువత కీలకపాత్ర పోషించాలని యూత్ గేమిఫికేషన్ క్లబ్ అధ్యక్షురాలు సిరి, ఉపాధ్యక్షుడు సార్థక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో ప్లాస్టిక్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచాన్ని ప్లాస్టిక్ మహమ్మారి పట్టిపీడిస్తుందన్నారు. పర్యావరణ విద్యను సరదాగా నేర్చుకోవాలని సూచించారు. కొన్నేళ్ల నుంచి తాము వివిధ పాఠశాలలలో ఔట్రిచ్ ఈవెంట్లను నిర్వహిస్తున్నామని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం పై ఆచరణాత్మక చిట్కాలను విద్యార్థులు పాటించాలని సూచించారు. ప్రతి స్కూలులో రీసైక్లింగ్ డబ్బాలను విరాళంగా అందజేస్తున్నామని, ప్రతి విద్యార్థి తమ ప్లాస్టిక్ డబ్బాలో వేయాలని కోరారు.

‘ఉపాధి’ పనులతో గ్రామాల అభివృద్ధి

పెన్‌పహాడ్ : ఉపాధి హామీ పనులతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీడీఓ జానయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మహ్మదాపురం, దుబ్బతండా గ్రామాల్లో ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంకుడు గుంతలు, పశువుల కొట్టాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను అందజేశారు. అనంతరం పశువుల కొట్టాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవి, ఈసీ మహేష్, గ్రామ ప్రత్యేక అధికారి వెంకన్నగౌడ్, పంచాయతీ కార్యదర్శులు రజిని, లావణ్య, టీఏలు రాంకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సయ్య ఉన్నారు.

అర్వపల్లి : కుంచమర్తి గ్రామంలో నిర్మించిన పశువుల షెడ్‌ను ఉపాధిహామీ పనుల జాతరలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి జె.సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.ఏడుకొండలు, రైతులు ఉగ్గం లింగరాజు, లక్ష్మీకాంత రెడ్డి, సిబ్బంది యుగేంధర్, సురేష్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు దోహదం

నూతనకల్ : గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు పనుల జాతర కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి పనుల జాతర కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలు, ఎంపీడీఓ సునిత, ఎంఈవో రాములునాయక్, ఏపీఓ శ్రీరాములు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీడీఓ కె.మారయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మామిడిపల్లి, ఫణిగిరి గ్రామాల్లో తెలంగాణ పనుల జాతరలో భాగంగా ఉపాధి పనులపై గ్రామసభలు నిర్వహించి, ఉపాధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవి, ఆయా గ్రామాల కార్యదర్శులు, టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

ఆత్మకూరు (ఎస్)(సూర్యాపేట) : పనుల జాతర పేరుతో గ్రామాల్లో చేపడుతున్న అభివద్ధి పనులను మండల వ్యాప్తంగా అధికారులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలో ప్రత్యేక అధికారులు మండల అధికారులు పనులను ప్రారంభించారు. ఇంకుడు గుంతల నిర్మాణం పశువుల షెడ్ నిర్మాణంతో పాటు పలు పనులను పరిశీలించారు. గట్టికల్ గ్రామంలో ఎంపీడీఓ ఎండీ హాసీం పశువుల పాక నిర్మాణ పనులు ప్రారంభించారు.


పెన్‌పహాడ్ : మహ్మదాపురంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎంపీడీఓ


నూతనకల్ : అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


నాగారంలో..


అర్వపల్లి : కుంచమర్తిలో..


ఆత్మకూరు(ఎస్)లో..

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


తుంగతుర్తి : ఎస్‌టీఓ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి : ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బండ రామారం లో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించి మాట్లాడారు. బండ రామారం గ్రామంలో ఇప్పటికి 4,07,52,727 నిధులు ఖర్చు చేశామన్నారు. బండ రామారంలో రూ.25లక్షలతో పంచాయతీ భవనం 20లక్షల సీసీ 25లక్షలతో గ్రామపంచాయతీ భవనం 20లక్షలు, సీసీ రోడ్లు, 12 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయన్నారు. గ్రామంలో మరో 20ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో బండ రామారం నుంచి గుండెపురి వరకు పస్తాల నుండి గుండెపురికి రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చారు. బండ రామారం గ్రామం నుంచి ఆర్టీసీ బస్సు నడిచే విధంగా కృషి చేస్తానన్నారు. కొత్తగూడెం నుంచి గోరంట్ల వరకు నాలుగు కోట్లతో తారు రోడ్డు మంజూరు అయిందని తెలిపారు. నియోజకవర్గం లో 1700 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. బండ రామారంలో ఎస్సీ కమిటీ హాల్ ను నిర్మింపచేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో 669 చెరువులు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా నిండాయని దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే మండల కేంద్రంలో రూ.20లక్షల తో నిర్మించి ఎస్‌టీఓ కార్యాలయాన్ని పారంభించారు. అనంతరం దేవుని గుట్ట తండాలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయానందం , ఎంపీడీఓ శేషకుమార్, డీఈ లింగ నాయక్ , డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ,మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్, మాజీ ఎంపీటీసీ రేగటి రవి, తిరుమల ప్రగడ కిషన్ రావు, కృష్ణమూర్తి,దాయం ఝాన్సీ రెడ్డి ,దాసరి శ్రీను, సజన్ ,మల్లేష్ ,రాంబాబు ,గంగరాజు ,ఆకారం సైదులు , ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఎస్‌హెచ్‌ఓగా ఐలయ్య


ఎస్ఐ ఎం.ఐలయ్యకు రివార్డు అందజేస్తున్న ఎస్పీ నరసింహ

నాగారం : నేర నియంత్రణ విభాగంలో, శాంతి భద్రత పరిరక్షణలో ఉత్తమంగా విధులు నిర్వర్తించినందుకు నాగారం ఎస్ఐ ఎం.ఐలయ్య ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సూర్యాపేటలోని ఎస్పీ కార్యాలయంలో ప్రతినెల జరిగే నేర సమీక్షలో భాగాంగా జిల్లా ఎస్పీ నరసింహ నాగారం ఎస్ఐ ఐలయ్య ప్రశంసిస్తూ నగదు రివార్డును అందజేశారు. ఉత్తమ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌గా ఎంపికై న ఎస్ఐ ఐలయ్యను పోలీసు సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, నాగారం సీఐ నాగేశ్వర్‌రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులకు నిధులు కేటాయించాలని వినతి

సూర్యాపేట : గ్రామ పంచాయతీలకు పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు నిధులు కేటాయించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదిర్శ కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామాల్లో వెంటనే పారిశుద్ధ్య పనులు ప్రారంభించాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్లుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో అధికారుల పాలనలో గ్రామాలు అధ్వానంగా తయారనైట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు, నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం


లక్ష్మమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : మండలంలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల సీనియర్ నాయకుడు తొట్ల మల్సూరు తల్లి లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందింది. డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి శుక్రవారం మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నర్సింగ కృష్ణమూర్తి, దాసరి రవీందర్, బింగి కృష్ణమూర్తి, కొమిరెల్లి, సత్యనారాయణ, బద్రి, సురేష్ పాల్గొన్నారు.

బొల్లంపల్లిలో


బొల్లంపల్లి గ్రామానికి చెందిన కామిశెట్టి రాఘవయ్య ఇటీవల మృతిచెందగా మూన్నూరుకాపు స్ఫూర్తి సంఘం ఆధ్వర్యంలో మృతుడి కటుంబ సభ్యులకు శుక్రవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల సోమన్న, అమరేందర్, లింగయ్య, మాణిక్యం, మహేష్, వెంకటేష్, జానకిరాం, రవీందర్, అంజయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి


మాట్లాడుతున్న సుప్రియానందజీ మహరాజ్

సూర్యాపేట : విద్యతోపాటు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని రామకృష్ణ మిషన్ కౌలాలంపూర్ అధ్యక్షుడు పూజ్య స్వామి సుప్రియానందజీ మహరాజ్ అన్నారు. శుక్రవారం రామకృష్ణ సేవా సమితిలో ఆధ్యాత్మికాభిమానులకు దర్శనమిచ్చి, అనంతరం సమితి ఆధ్వర్యంలో చందన విద్యాసంస్థల ప్రాంగణంలో ×వ్యక్తిత్వ వికాసం¥ అంశంపై విద్యార్థులకు ప్రేరణాత్మక ఆధ్యాత్మిక ఉపన్యాసం అందించారు. మానవ సేవే మాధవ సేవ అన్న మహోన్నత భావనతో ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడేలా జీవించాలన్నారు. నర్సింగ్ విద్యార్థులను ఉద్దేశించి నర్సింగ్ వృత్తి కరుణ, సేవ, త్యాగం అనే పవిత్ర విలువల ప్రతీకమని ఆయన గుర్తు చేశారు. రామకృష్ణ పరమహంసుని సర్వమత సమన్వయ సందేశం, శారదాదేవి మాతస్ఫూర్తి, స్వామి వివేకానంద బోధనల స్ఫూర్తితో నర్సింగ్ విద్యార్థులు రోగులను మాత్రమే కాకుండా సమాజాన్నే నయం చేసే శక్తిగా మారాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చందన విద్యాసంస్థల డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, పరిపాలన అధికారి గుండా రమేష్, కోనేటి వెంకన్న, నాగవెల్లి దశరథ, పెండెం చంద్రశేఖర్-స్వర్ణలత, మహేశ్వరం రవిచంద్ర, మిర్యాల రుద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు


నాగారం : పోలీస్‌స్టేషన్‌లో అరెస్టయిన బీజేపీ నాయకులు

అర్వపల్లి : అసెంబ్లీ ముట్టడిని పురస్కరించుకొని శుక్రవారం బీజేపీ మండల నాయకులను ముందస్తుగా స్థానిక ఎస్ఐ ఈట సైదులు అరెస్టు చేసిస్టేషన్‌కు తీసుకెళ్లారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు కూర శంకర్, కీర్తి వెంకటేశ్వర్లు, బైరబోయిన నాగయ్య, మారపాక రాములు, బింగి రమేష్‌యాదవ్, జిన్నె అశ్విన్ తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి(తుంగతుర్తి): భారతీయ జనతా పార్టీ చలో సచివాలయం ముట్టడి పిలుపునివ్వడంతో ఆ పార్టీ నాయకులను శుక్రవారం స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు సీహెచ్.హనుమంతు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇమ్మడి వెంకటేశ్వర్లు, కొండ సోమయ్య, ఉన్నారు.

నాగారం : ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు శుక్రవారం చేపట్టిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు బీజేపీ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు కుంభం కర్నాకర్, నాయకులు దేశగాని నర్సయ్య, భాషబోయిన యాదగిరి, లింగయ్య, ఎలేందర్ ఉన్నారు.

స్థానిక వ్యాపారుల పొట్టగొడుతున్నరు


సూర్యాపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న వ్యాపారులు

సూర్యాపేట : జిల్లా కేంద్రంలో మార్వాడీ వ్యాపారులు ఇబ్బడి ముబ్బడిగా దుకాణాలు ఏర్పాటు చేసి నాసిరకం వస్తువులు విక్రయిస్తూ స్థానిక వ్యాపారుల పొట్టగొడుతున్నారని సూర్యాపేట పట్టణ సిమెంట్, ఐరన్ హార్డ్‌వేర్, శానిటరీ, పెయింట్స్, ప్లైవుడ్, ఎలక్ట్రికల్ వ్యాపార సంఘాల జేఏసీ అధ్యక్షుడు ఫిరోజ్, సోమ దయాకర్, వెంపటి నవీన్, భాగ్యశ్రీ వెంకటేశ్వర్లు అన్నారు. మార్వాడీ మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో దుకాణాల బంద్ నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో వ్యాపార సంఘాల జేఏసీ నాయకులు ధర్మారావు, నల్లపాటి శ్రీధర్ శ్రీకాంత్, పూర్ణ, వేంపతి సతీష్, గన్నారపు సురేష్ పాల్గొన్నారు.

తుంగతుర్తిలో వ్యాపార సంస్థలు బంద్

తుంగతుర్తి : ఓయూ జేఏసీ పిలుపుమేరకు తుంగతుర్తిలో మార్వాడీలు గో బ్యాక్ అంటూ శుక్రవారం వ్యాపారాలు సంస్థలు స్వచ్ఛందంగా బంద్ చేసి మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. ఇతర రాష్ట్రాల వ్యాపారాలతో చిరు వ్యాపారస్తులు నష్టపోతున్నారన్నారు. మార్వాడీల దౌర్జన్యం రోజు రోజుకు పెరిగిపోతుందన్నారు. అనంతరం తహసీల్దార్ దయానందానికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు సగ్గం మల్లయ్య ,శ్రీనివాస్, కర్ణాకర్ ,అశోక్ ,మధు ,సుభాష్ ,సురేష్ ,చంద్రమౌళి, రాము ,నరసయ్య, సంజీవ పాల్గొన్నారు.

మద్దిరాల : మార్వాడీలను అడ్డుకోవడానికి చేపట్టిన బంద్ కార్యక్రమం మద్దిరాల మండల కేంద్రంలో శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు నాగరాజు, మహేష్, సతీష్, అశోక్, ఉమేష్, కృష్ణ, కాశయ్య, యాకయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం


తిరుమలగిరిలో బహుమతులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తిరుమలగిరి (తుంగతుర్తి): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా తిరుమలగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి శుక్రవారం బహుమతులు ప్రదానం చేశారు. వీరుల జీవిత చరిత్రపై పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మురళీధర్, రామచందర్ గౌడ్, రాము గౌడ్, సెక్రటరీ డాక్టర్ రమేష్, కోశాధికారి సుందర్, కళాశాల ఆంగ్ల సీనియర్ ఉపన్యాసకులు బాల్తా శ్రీనివాస్, తెలుగు సీనియర్ ఉపన్యాసకులు గుండగాని శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్


భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

చివ్వెంల(సూర్యాపేట) : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శుక్రవారం చివ్వెంల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భవిత కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థుల అభ్యసన తీరును పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీని తనిఖీ చేసి, ఓపీ, ప్రసవాల సంఖ్యను వైద్యాధికారి భవానిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ సంతోష్ కుమార్, ఆయుష్ డాక్టర్ పార్థ సారధి, ఎంఈఓ కళారాణి, భవిత ఇన్‌చార్జ్ పద్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల తనిఖీ

చివ్వెంల మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ తేజస్ నంద్‌లాల్‌తనిఖీ చేసి మాట్లాడారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలన్నారు. వంటగదిని పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని సివిల్ సప్లయ్ గోదాంను తనిఖీ చేశారు. రేషన్ షాపులకు సెప్టెంబర్ కోటాను పంపించాలని ఇన్‌చార్జ్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఆర్ఐ శ్రావణి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార లోపం నివారణకు కృషి చేయాలి


చిన్నారులతో మాట్లాడుతున్న సీడీపీఓ శ్రీవాణి

నూతనకల్ : చిన్నారుల్లో పోషకాహార లోపాల నివారణకు కృషి చేయాలని సీడీపీఓ శ్రీవాణి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల బరువును పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికహారాన్ని సమయానుకూలంగా పంపిణీ చేసి వారిలో పోషకహార లోపం లేకుండా గుర్తించాలని ఆమె సూచించారు. చిన్నారులకు బొమ్మలు, ఆటల ద్వారా విద్యాబోధన అందించాలని ఆమె తెలిపారు. పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ఆహారాన్ని చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఏసీడీపీఓ సాయిగీత, అంగన్‌వాడీ టీచర్లు బండపల్లి రేణుక, పంతం సోమలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో వైద్యశిబిరం

తిరుమలగిరి(తుంగతుర్తి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 18 సంవత్సరాలలోపు దివ్యాంగ చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది దివ్యాంగ చిన్నారులకు పరీక్షలు నిర్వహించారు. జిల్లా కోఆర్డినేటర్ ఎర్రం శెట్టి రాంబాబు మాట్లాడుతూ.. ఈనెల 23న కోదాడలో, 25న సూర్యాపేటలో క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శాంతయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, భిక్షపతి, వాణి, ఉపేందర్, భాష, మురళీధర్, అప్పారావు పాల్గొన్నారు.

పల్లె దవాఖానకు రిఫ్రిజిరేటర్ బహూకరణ


రిఫ్రిజిరేటర్‌ను అందిస్తున్న దాతలు

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : మండల పరిధిలోని పాతర్ల గ్రామానికి చెందిన కాకి శ్రీనివాస్‌రెడ్డి వారి కూతుర్లు శాన్విక, వర్షిక పుట్టిన రోజు సందర్భంగా పల్లె దవాఖానకు రూ 20,000 విలువ గల రిఫ్రిజిరేటర్ బహూకరించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ రమ్యతేజ, ఏఎన్ఎంలు విజయశ్రీ, సంతోషి, ఆశాకార్యకర్తలు సైదమ్మ, అంజమ్మ, సత్యవతి, లలిత, సుజాత పాల్గొన్నారు.

డ్రై డేగా పాటించాలి

అర్వపల్లి : ప్రతి శుక్రవారం ప్రజలు డ్రై డేగా పాటించాలని సీహెచ్ఓ, ప్రత్యేక అధికారి ఎం.బిచ్చు నాయక్ కోరారు. అర్వపల్లి మండల కేంద్రంలో, సూర్యానాయక్‌తండాలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగు కాలువలను శుభ్రం చేయించి మురుగు నీటి గుంతల్లో ఆయిల్‌బాల్స్ వదిలారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలిత, హెల్త్ అసిస్టెంట్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్‌లు సరస్వతి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఆటోమెటిక్ ప్యాడీ క్లీనర్లతో రైతులకు ఉపయోగం


ప్యాడీ క్లీనర్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

భానుపురి (సూర్యాపేట) : ఆటోమెటిక్ ప్యాడీ క్లీనర్ల ద్వారా రైతులకు చాలా ఉపయోగం ఉంటుందని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. శుక్రవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ప్యాడీ క్లినర్లను ఆధునాతన ఆటోమేటిక్ పాడి క్లీనర్లుగా మార్చేందుకు ప్రకాష్ ఆగ్రో టూల్ కంపెనీ వారు ఇచ్చిన డెమో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు ఉన్న ఇబ్బందులను గమనించి ప్రభుత్వం పాత ప్యాడీ క్లీనర్లను ఆధునాతన పాడీ క్లీనర్లుగా మార్చటం జరుగుతుందని, అలాగే 17తేమ శాతం తెచ్చేందుకు ఒకే సారి 30క్వింటాల ధాన్యం ఆరబెట్టే డ్రైయర్స్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆటోమెటిక్ ప్యాడీ క్లీనర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

అర్వపల్లి దేవాలయంలో ప్రత్యేకపూజలు

అర్వపల్లి: శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా స్థానిక శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకం, విశేష సహస్రనామార్చన, కుంకుమార్చనలు, తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, రామకృష్ణచక్రవర్తి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

నూతనకల్ : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సమస్యలపై అన్ని శాఖల అధికారులకు సమస్యలను తెలపడం కోసం నేటి నుంచి 31వరకు గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, తొట్ల లింగయ్య, బత్తుల జనార్ధన్, చూడి మధుసూదన్‌రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, బత్తుల తిరుమలేష్, గాజుల జానయ్య, కందాల కృష్ణారెడ్డి, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, అంజంపల్లి లక్ష్మయ్య పాల్గొన్నారు.

శ్వేత పత్రం విడుదల చేయాలి

సూర్యాపేట : జూన్ 2 నుంచి సెప్టెంబర్ 2 వరకు 100 రోజుల ప్రణాళికలు ఏం రచించారో మున్సిపల్ అధికారులు శ్వేత పత్రం విడుదల చేయాలని సీపీఎం వన్‌టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ పార్టీ వన్‌టౌన్‌కమిటీ ఆధ్వర్యంలో 27 వార్డులో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య, కప్పల సత్యం, వట్టె ఎర్రయ్య, నాయకులు మల్లయ్య, బుద్ధ సంతోష్, వినయ్ పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

తిరుమలగిరి(తుంగతుర్తి) : తాటిపాముల గ్రామానికి చెందిన ఐల నర్సమ్మ అనారోగ్యం బారిన పడి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం కోసం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు సహకారంతో ఆమెకు రూ.5లక్షల ఎల్ఓసీ మంజూరైంది. శుక్రవారం ఆ ఎల్ఓసీని స్థానిక నాయకులు కోల రమేష్ గౌడ్ అందజేశారు.